# సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత



ఆమనగల్లులో లబ్ధిదారులకు చెక్కులు అందజేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

ఆమనగల్లు, అక్టోబర్ 10: సీఎంఆర్ఎఫ్ పేదల పాలిట వరమని కాంగ్రెస్ పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు జగన్, మానయ్య అన్నారు. మండల పరిధిలోని 20 మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో సీఎంఆర్ఎఫ్ చెక్కులు మంజూరు కాగా, వాటిని గురువారం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తరుపున పట్టణంలోని కేఆర్‌డీఆర్ కళాశాల ఆవరణలో కాంగ్రెస్ నాయకులు అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రమణారెడ్డి, రాములు, కేఎన్ఆర్ యువసేన అధ్యక్షుడు మెకానిక్ బాబా పాల్గొన్నారు.

**సీఎం రిలీఫ్‌ఫండ్‌తో పేదలకు మెరుగైన వైద్యం**

కొత్తూరు : సీఎం రిలీఫ్ ఫండ్‌తో పేదలకు మెరుగైన వైద్యం అందుతుందని కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు జె సుదర్శన్‌గౌడ్ అన్నారు. కొత్తూరు మున్సిపాలిటీ స్టేషన్ తిమ్మాపూర్‌కు చెందిన పలువురు లబ్ధిదారులకు కాంగ్రెస్ మండలాధ్యక్షుడు హరినాథ్‌రెడ్డితో కలిసి జాండగూడెం సుదర్శన్‌గౌడ్ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో మున్సిపాలిటీ ఉపాధ్యక్షుడు మహేందర్, కృష్ణ, సీఎస్ సురేశ్, మహమూద్ ఘనీ, ప్రకాశ్, ఆంజనేయులు పాల్గొన్నారు.



కొత్తూరులో చెక్కులు అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

# ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

**ఎమ్మెల్యే కాలె యాదయ్య**

చేవెళ్ల రూరల్, అక్టోబర్ 10 : అర్హులందరూ ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. చేవెళ్ల నియోజకవర్గం శంకర్‌పల్లి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో గురువారం మండలానికి సంబంధించిన 75 మంది లబ్ధిదారులకు గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ ఎలుగంటి మధుసూదన్‌రెడ్డితో కలిసి ఎమ్మెల్యే కాలె యాదయ్య కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం శంకర్‌పల్లి పట్టణ కేంద్రంలోని ఆర్‌అండ్‌బీ గెస్ట్ హౌస్ వద్ద మహాలక్ష్మి క్యాంటీన్ నిర్మాణానికి శంకుస్థాపన చేసి మున్సిపల్ సిబ్బందికి యూనిఫామ్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, అన్ని వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో వెంకయ్యగౌడ్, మున్సిపల్ చైర్‌పర్సన్ సాత విజయలక్ష్మీప్రవీణ్‌కుమార్, వైస్ చైర్మన్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, వార్డు కౌన్సిలర్లు, సిబ్బంది, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

షాబాద్ : ప్రభుత్వ పథకాలు అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. గురువారం షాబాద్ మండల పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో వివిధ గ్రామాలకు చెందిన 74 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాల ద్వారా మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన వారికి అందేలా కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ రంగారెడ్డిజిల్లా చైర్మన్ ఎలుగంటి మధుసూదన్‌రెడ్డి, తహసీల్దార్ ఎండీ అన్వర్, డిప్యూటీ తహసీల్దార్ మధు, లబ్ధిదారులు, ఆయా గ్రామాల మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



చేవెళ్ల రూరల్ : లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కాలె యాదయ్య

## పారిశుధ్య కార్మికులకు దుస్తుల పంపిణీ

పెద్దఅంబర్‌పేట, అక్టోబర్ 10: పారిశుధ్య కార్మికుల సేవలు ఎనలేనివని బీఆర్ఎస్ కౌన్సిలర్ పాశం అర్చనా దామోదర్ అన్నారు. మున్సిపాలిటీలోని 15వ వార్డు పరిధి మర్రిపల్లిలో పారిశుధ్య కార్మికులకు దసరాను పురస్కరించుకుని గురువారం దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నిత్యం శుభ్రతతో ప్రజల ఆరోగ్యాన్ని కాపాడటంలో పారిశుధ్య కార్మికులు కీలకంగా వ్యవహరిస్తున్నారని చెప్పారు. వారి సేవలకు గుర్తింపు ఇవ్వాల్సిన అవసరం ఉన్నదన్నారు.

**హైమాస్ట్ లైట్లు ప్రారంభం**

మున్సిపాలిటీ 15వ వార్డు పరిధి ఆర్కేనగర్‌లోని అంగన్‌వాడీ కేంద్రం వద్ద రూ.2.10 లక్షల నిధులతో హైమాస్ట్ లైట్లు ఏర్పాటుచేసినట్టు కౌన్సిలర్ పాశం అర్చన తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్ కోటేశ్వర్‌రావు, బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పాశం దామోదర్ పాల్గొన్నారు.



కార్మికులకు దుస్తులు అందజేసిన బీఆర్ఎస్ కౌన్సిలర్ అర్చన దామోదర్

# ప్రతి రైతుకు పంటరుణాలు



సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్ మంచిరెడ్డి మహేందర్‌రెడ్డి

ఆదిబట్ల, అక్టోబర్ 10: రుణమాఫీ పొందిన ప్రతి రైతుకు పంట రుణాలు అందజేస్తామని మంగల్‌పల్లి సహకార సంఘం చైర్మన్ మంచిరెడ్డి మహేందర్‌రెడ్డి అన్నారు. గురువారం ఆదిబట్ల మున్సిపాలిటీ పరిధిలోని మంగల్‌పల్లి సహకార బ్యాంకు సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే ప్రభుత్వం సహకార సంఘంలో 742 మంది రైతులకు గాను 340మందికి మాత్రమే రుణమాఫీ చేసిందని అన్నారు. మిగతావారికి రుణమాఫీ చేయాలని ప్రభుత్వానికి నివేదిక పంపించినట్లు పేర్కొన్నారు. ఇప్పటికే ఎల్‌టీ రుణాల కోసం రూ.2కోట్లు బడ్జెట్ కేటాయించామని, అర్హులైన రైతులు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. రైతులకు పంటరుణాలు రూ.2కోట్ల పైచిలుకు అందజేశామని చెప్పారు. త్వరలోనే సంఘం కోసం రూ.కోటీ 48 లక్షలతో పోచారం గ్రామంలో నిర్మాణం చేపట్టిన గోదాంను త్వరలోనే ప్రారంభిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏవో విద్యాధరి, ఏఈవో శ్రావణ్, డైరెక్టర్లు యాదయ్య, యాదమ్మ, బాల్‌రెడ్డి, యాదమ్మ, శ్రీశైలం, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## స్వదేశీ వస్తువులనే వాడాలి

కొత్తూరు, అక్టోబర్ 10: స్వదేశీ వస్తువులను వాడి భారతీయ ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచాలని పాలమూరు జిల్లా మానవీయ సంఘ్ చాలక్ వసంతం వెంకటేశ్ అన్నారు. కొత్తూరు పట్టణంలో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఆధ్వర్యంలో దసరా ఉత్సవాలను గురువారం నిర్వహించారు. కార్యక్రమానికి పాలమూరు జిల్లా మానవీయ సంఘ చాలక్ వసంతం ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో కేవలం భారతదేశానికి మాత్రమే ప్రకృతి సిద్ధంగా ఏర్పడ్డ సరిహద్దులు ఉన్నాయన్నారు. ప్లాస్టిక్‌ను వాడకుండా పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలన్నారు. అంతకుముందు షాద్‌నగర్ గ్రామీణ ఖండలోని మండలాల నుంచి 100 మంది స్వయం సేవకులతో మున్సిపాలిటీలో పత సంచలన్ నిర్వహించారు. కార్యక్రమంలో సుభాశ్, కిరణ్‌కుమార్, నాగరాజు చారి, రఘుపతిరెడ్డి పాల్గొన్నారు.

# దుర్గామాతకు విశేష పూజలు



షాద్‌నగర్‌లో దుర్గామాతకు పూజలు చేస్తున్న ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డి



కడ్తాల్ : మైసిగండి ఆలయంలో దుర్గాదేవి అలంకరణలో దర్శనమిస్తున్న అమ్మవారు

దేవీశరన్నవరాత్రుల మహోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. గురువారం పలు ఆలయాల్లో అమ్మవారు పలు రూపాల్లో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారిని పలువురు ప్రజాప్రతినిధులు దర్శించుకొని పూజలు చేశారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు.

**- న్యూస్‌నెట్‌వర్క్, నమస్తే తెలంగాణ**



షాద్‌నగర్ పట్టణంలోని కన్యకాపరమేశ్వరి దేవాలయంలో..



కడ్తాల్: మండల కేంద్రంలో అన్నదానం నిర్వహిస్తున్న డీసీసీబీ డైరెక్టర్ వెంకటేశ్‌గుప్తా



షాద్‌నగర్ పట్టణంలోని దుర్గామాత మండపం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్



షాద్‌నగర్‌లో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్




యాచారం మండలంలోని నందివనపర్తిలో దుర్గాదేవి అలంకరణలో ..



ఆమనగల్లులోని శివాలయంలో సరస్వతి దేవి అవతారంలో అమ్మవారు



షాబాద్ మండలం ముద్దెంగూడలో దుర్గామాత మండపం వద్ద చండీయాగం నిర్వహిస్తున్న భక్తులు



చేవెళ్లలో అమ్మవారి పూజలో పాల్గొన్న భక్తులు

# ప్రజా ఆరోగ్యానికి ప్రభుత్వం ప్రాధాన్యం



కడ్తాల్: లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

కడ్తాల్, అక్టోబర్ 10: ప్రజారోగ్యానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తున్నదని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వివిధ గ్రామాలకు చెందిన 40 మంది లబ్ధిదారులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. కార్యక్రమంలో శ్రీనివాస్‌రెడ్డి, నర్సింహ, భాస్కర్‌రెడ్డి లక్ష్మయ్య, రామకృష్ణ, బాలరాజు, రామచందర్‌నాయక్, జహంగీర్‌అలీ, జహంగీర్‌బాబా, మల్లేశ్‌గౌడ్, యాదయ్య, భిక్షపతి, రాజేందర్‌గౌడ్, నరేందర్, లక్ష్మణ్, వీరయ్య, రాజేశ్, షాబుద్దీన్, నరేశ్‌నాయక్, ఇమ్రాన్, శ్రీకాంత్, మహేశ్, సేవ్యా, శ్రీను, పత్యా పాల్గొన్నారు.

**వైద్య శిబిరాలలో మెరుగైన వైద్యం**

ఆమనగల్లు : వైద్య శిబిరాలతో పేదలకు మెరుగైన వైద్యం అందుతుందని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. మండల పరిధిలోని రామునుంతలలో మాజీ సర్పంచ్ పాత్లావత్ శ్వేతాఆనంద్ దంపతులు కూతురు పాత్లావత్ శ్రీనిధి జ్ఞాపకార్థం హైదరాబాద్‌లోని వేంకటేశ్వర ప్రైవేటు దవాఖాన సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామంలో వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జగన్, నర్సింహ, భాస్కర్‌రెడ్డి ఉన్నారు.



## వాల్ పోస్టర్ ఆవిష్కరణ

ఇబ్రహీంపట్నంరూరల్, అక్టోబర్ 10 : దసరా, దీపావళిని పురస్కరించుకుని బీఆర్ఎస్ నాయకుడు కానుగుల మహేశ్ రూపొందించిన వాల్‌పోస్టర్‌ను గురువారం బీఆర్ఎస్ రంగారెడ్డిజిల్లా అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్‌రెడ్డి ఎలిమినేడులోని ఆయన వ్యవసాయ క్షేత్రంలో ఆవిష్కరించారు. వారి వెంట బీఆర్ఎస్ నాయకులు రాజు, జంగయ్య, ప్రభాకర్, వీరేశ్, అజయ్, సాయి ఉన్నారు.

## నియామక పత్రం అందజేత

తుర్కయాంజాల్, అక్టోబర్ 10: తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవా దళ్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడిగా తుర్కయాంజాల్ మున్సిపాలిటీ పరిధి రాగన్నగూడకు చెందిన దాసరి దయానంద్‌రెడ్డిని నియమితులయ్యారు. ఈ మేరకు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడు మిద్దెల జితేందర్ గురువారం దయానంద్‌రెడ్డికి నియామక పత్రాన్ని అందజేశారు.





కడ్తాల్ : రతన్ టాటా చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నేతలు

## రతన్ టాటా సేవలు చిరస్మరణీయం

కడ్తాల్, అక్టోబర్ 10: పారిశ్రామిక దిగ్గజం, దివంగత రతన్ టాటా దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని డీసీసీబీ డైరెక్టర్ వెంకటేశ్‌గుప్తా, మాజీ జడ్పీటీసీ దశరథ్‌నాయక్, మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తాలో ఏర్పాటు చేసిన రతన్ టాటా చిత్రపటానికి, బీఆర్ఎస్ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన చిత్రపటం వద్ద రెండు నిమిషాలపాటు మౌనం పాటించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ కడ్తాల్ గ్రామాధ్యక్షుడు రామకృష్ణ, పీఏసీఎస్ డైరెక్టర్ వీరయ్య, మాజీ ఉప సర్పంచ్ పాండు, రైతుబంధు సమితి మాజీ అధ్యక్షుడు నర్సింహ, నాయకులు వెంకటేశ్, రవి, మహేశ్, సైదులు, అంజి, గణేశ్, సురేశ్ పాల్గొన్నారు.

## రతన్ టాటా కాంస్య విగ్రహం ఏర్పాటుకు కృషి



ఆదిబట్ల టీసీఎస్ ఎదుట రతన్‌టాటా చిత్రపటానికి నివాళులర్పిస్తున్న చైర్మన్ నిరంజన్‌రెడ్డి, సీఐ రాఘవేందర్‌రెడ్డి

ఆదిబట్ల, అక్టోబర్ 10: ఆదిబట్లలో రతన్ టాటా కాంస్య విగ్రహం ఏర్పాటుకు కృషి చేస్తానని ఆదిబట్ల మున్సిపల్ చైర్మన్ మర్రి నిరంజన్‌రెడ్డి అన్నారు. గురువారం ఆదిబట్ల టీసీఎస్ ఎదుట రతన్‌టాటా చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదిబట్లలో టీసీఎస్ లాంటి ఎంతో ఉన్నతమైన సంస్థను ఏర్పాటు చేసిన ఘనత రతన్‌టాటాకే దక్కుతుందని అన్నారు. కార్యక్రమంలో ఆదిబట్ల సీఐ రాఘవేందర్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ యాదగిరి, కోఆప్షన్ సభ్యుడు గోపాల్‌గౌడ్, నాయకులు జంగయ్య, రజినీకాంత్‌గౌడ్, పాండురంగారెడ్డి, రాజు పాల్గొన్నారు.

## హనుమంతవాహనంపై స్వామి వారి ఊరేగింపు

చేవెళ్లటౌన్, అక్టోబర్ 10 : చేవెళ్ల పట్టణ కేంద్రంలోని లక్ష్మీవేంకటేశ్వర స్వామి ఆలయంలో నవరాత్రి ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. గురువారం లక్ష్మీవేంకటేశ్వర స్వామి ఆలయంలో పూజలు చేసి హనుమంత వాహనంపై స్వామివారిని ఊరేగించారు. దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా స్వామి వారికి వాహన సేవలు కొనసాగుతున్నాయని అర్చకులు దేవుని వామనాచార్యులు, కన్నాచార్యులు తెలిపారు.



## కారు ఢీకొని వృద్ధురాలు మృతి

మొయినాబాద్, అక్టోబర్ 10 : చిలుకూరు బాలాజీ వద్ద జీవనం సాగిస్తున్న యాచకురాలిని ఓ కారు డ్రైవర్ ఢీకొనడంతో మృతి చెందింది. ఈ ఘటన మొయినాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం మండల పరిధిలోని చిలుకూరు గ్రామానికి చెందిన డప్పు రుక్కమ్మ(75) ప్రతి రోజూ చిలుకూరు బాలాజీ ఆలయం వద్ద యాచకురాలిగా జీవనం సాగిస్తుంది. ఆలయానికి వచ్చిన ఓ కారు డ్రైవర్ కారు నడుపుతూ ఆమెను ఢీకొట్టాడు. తీవ్ర గాయాలైన ఆమెను స్థానికులు దవాఖానకు తరలిస్తుండగా మార్గమధ్యంలోనే మృతి చెందింది. మృతురాలి మనుమడు డప్పు ప్రశాంత్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

**రోడ్డు ప్రమాదంలో ఒకరు..**



యాదగిరిగౌడ్ (ఫైల్)

నందిగామ, అక్టోబర్ 10 : బైకు అదుపుతప్పి చెట్టుకు ఢీకొని వ్యక్తి మృతి చెందిన ఘటన నందిగామ పోలీస్‌స్టేషన్ పరిధిలో బుధవారం రాత్రి జరిగింది. పోలీసుల కథనం ప్రకారం .. నందిగామ గ్రామానికి చెందిన చించెటి యాదగిరిగౌడ్(45) తన బైకుపై రాత్రి షాద్‌నగర్ నుంచి నందిగామకు వెళ్తుండగా, నందిగామ కమల్ వైనరీస్ పరిశ్రమ సమీపంలోకి రాగానే బైక్ అదుపు తప్పి చెట్టుకు ఢీకొనడంతో తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం షాద్‌నగర్ ప్రభుత్వ దవాఖానకు తరలించి వైద్యం అందిస్తుండగా మృతి చెందాడు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు నందిగామ సీఐ ప్రసాద్ తెలిపారు.

## ఉరేసుకొని విద్యార్థి ఆత్మహత్య

ఆదిబట్ల, అక్టోబర్ 10: అద్దె ఇంట్లో ఉరి వేసుకొని ఓ విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న ఘటన ఆదిబట్ల పోలీస్‌స్టేషన్ పరిధిలో గురువారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. జార్ఖండ్ రాష్ట్రానికి చెందిన అలోక్‌కుమార్ (28) తుర్కయాంజాల్ బ్రాహ్మణపల్లి రోడ్‌లోని ఓ కాలేజీలో ఎంఏ చదువుతూ రాగన్నగూడలో అద్దెకు ఉంటున్నాడు. అద్దె ఇంట్లో ఫ్యాన్‌కు ఉరివేసుకొని బుధవారం మరణించినట్లు కాలేజీ డిప్యూటీ రిజిస్ట్రార్ మహాపాత్ర ఫిర్యాదు మేరకు ఆదిబట్ల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతుడు సూసైడ్ నోట్ రాసినట్లు సమాచారం. మృతుడి బంధువులకు పోలీసులు సమాచారం అందించారు.

# పంటల సాగులో మెళకువలు పాటిస్తే అధిక దిగుబడి

యాచారం, అక్టోబర్ 10: పంటల సాగులో మెళకువలు పాటిస్తే అధిక దిగుబడి సాధించవచ్చని పలువురు శాస్త్రవేత్తలు సూచించారు. మండల పరిధిలోని పలు గ్రామాల్లో రాజేంద్రనగర్ వరి పరిశోధనా కేంద్రం డైరెక్టర్, వ్యవసాయ శాస్త్రవేత్తలు గురువారం పర్యటించారు. యూనివర్సిటీ శాస్త్రవేత్తలు ఎల్.కృష్ణ, చంద్రమోహన్, కిరణ్‌బాబు, లక్ష్మణ్‌లు పలు గ్రామా ల్లో పంటలను పరిశీలించారు. గున్‌గల్‌లో దుర్గయ్య, సురేశ్ రెడ్డి, ఈశ్వ ర్, జంగయ్య, నందివనపర్తిలో జోగిరెడ్డి, యాదయ్య, మొగుళ్లవంపు లో చెందిన రాఘవరెడ్డి, యాచారంలో వెంకట్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి పొలాలను సందర్శించి వరి, కూరగాయలు, ఆముదం, పత్తి పంటలను పరిశీలించారు. పంటల సస్య రక్షణ, చీడపీడల నివారణపై రైతులకు తగిన సలహాలు, సూచనలు ఇచ్చారు. ఎరువులు, మందుల వాడకంపై తగిన జాగ్రత్తలను వివరించారు. వ్యవసాయ అధికారులను సంప్రదించి తగి న సలహాలు, సూచనలు పాటిస్తే అధిక దిగుబడితో పాటు మంచి లా భాలు పొందవచ్చని సూచించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి రవినాథ్, వ్యవసాయ విస్తరణ అధికారులు సంతోశ్‌కుమార్, ఎం.రమేశ్ తదితరులు పాల్గొన్నారు.



యాచారంలో పంటను పరిశీలిస్తున్న శాస్త్రవేత్తలు

# యువత క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలి

షాబాద్, అక్టోబర్ 10: గ్రామీణ ప్రాంతాల యువత క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని చేవెళ్ల ఏసీపీ కిషన్, షాబాద్ సీఐ కాంతారెడ్డి అన్నారు. గురువారం షాబాద్ మండల కేంద్రంలోని పీఆర్ఆర్ స్టేడియంలో దసరా పండుగను పురస్కరించుకుని పోలీసుల ఆధ్వర్యంలో వాలీబాల్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో మొత్తం 12 జట్లు పాల్గొనగా, మొదటి విజేతగా కుమ్మరిగూడ జట్టు, రెండవ విజేతగా అంతారం జట్టు, మూడవ విజేతగా షాబాద్ జట్లు నిలిచాయి. విజేతలకు బహుమతులు అందజేశారు. అదే విధంగా పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా పీఆర్ఆర్ స్టేడియంలోనే త్వరలో క్రికెట్ పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ నెల 14వ తేదీ వరకు షాబాద్ పోలీస్‌స్టేషన్‌లో తమ పేర్లు నమోదు చేసుకోవాలని, 16వ తేదీ నుంచి క్రికెట్ పోటీలు ప్రారంభమవనున్నట్లు చెప్పారు. ఫైనల్ పోటీలు 21వ తేదీన నిర్వహించనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఎస్ఐలు నవీన్‌రెడ్డి, సతీశ్, కుమ్మరిగూడ మాజీ సర్పంచ్ రమేశ్‌యాదవ్, యువకులు శ్రీను, రాజు, మాజీద్ పాల్గొన్నారు.

